www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం 27 ఫిబ్రవరి 2024 తెలంగాణ ప్రాంతీయం పేజీలు : 08



## కాంగ్రెస్ ప్రభుత్వంలో
# మరో ముందడుగు

**-నేడు చేవెళ్ల వేదికగా మరో రెండు గ్యారెంటీల అమలు**

**-భీమదేవరపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టంపెల్లి అయిలయ్య**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ తప్పకుండా నెరవేరుస్తుందని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టంపెల్లి అయిలయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉన్న ఆరు గ్యారెంటీలలో మరో రెండు గ్యారెంటీలు మహలక్మి పథకం ద్వారా 500 గ్యాస్ సీలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా పేద వారికి అండగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రజలకు నిజమైన ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ప్రజల వద్దకే నిజమైన పాలన అందించే దిశగా అడుగులు పడ్డాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రెండు పథకాలు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్, చేయూత కింద రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల బీమా ఇప్పటికే అమలు చేయడం జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ మరో రెండు గ్యారెంటీలు మహలక్ష్మి పథకం కింద 500 వందలకు గ్యాస్ సిలిండర్ గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని, పార్టీలకు అతీతంగా అర్హులకు ఈ పథకాలు అందుతాయన్నారు.

## పక్కాగా యాసంగి
# పంటల నమోదు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**


హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ప్రస్తుత యాసంగిలో సాగవుతున్న పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నాట్టు వ్యవసాయ అధికారి అఫ్జల్ పాషా తెలిపారు. గత పదిరోజుల నుంచి ఏఈవోలు గ్రామాల్లోకి వెళ్లి సర్వే నెంబర్లు, సాగు చేస్తున్న పంటల వారీగా వివరాలను సేకరిస్తున్నారు. రైతుల పొలాల వద్దకు వెళ్లి ఏఈవోలు ట్యాబ్‌లలో వివరాలు, ఫొటోలు తీసుకుంటున్నారు. యాసంగి పంటల వివరాల సేకరణ పకడ్బందీగా జరిగితే వచ్చే ఏడాది వానాకాలంలో సాగు చేసే పంటల వివరాలు కూడా ఆన్‌లైన్‌లో పొందుపరిచానున్నారు. భీమదేవరపల్లి మండలంలోని 6 క్లస్టర్లలో పంటల సాగు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్‌లైన్‌లో పక్కాగా నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎండి. అఫ్జల్ పాషా తెలిపారు. భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 16267 ఎకరాల పంటలను ఆన్లైన్లో నమోదు చేసినట్లు వెల్లడించారు.యాసంగిలో పంటలు సాగు చేస్తున్న ప్రతీ గ్రామాన్ని క్షేత్రస్థాయిలో ఏఈవోలు సందర్శిస్తున్నారు. గ్రామం పేరు, సర్వే నంబర్, రైతు పేరు, సాగవుతున్న పంట విస్తీర్ణం, పంటకు వచ్చే దిగుబడి(అంచనా), పంట విత్తుకున్న తేది, వారం వివరాలను ట్యాబ్‌లో నమోదు చేస్తున్నారు. ఫొటోలు తీసి వాటిని కూడా ట్యాబ్‌లో నమోదు చేయడం,ఏఈవోలు సేకరించిన వివరాలను గ్రామాల వారీగా ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

## 'ఆత్మ' అధికారి
# వారానికోసారి

**-ఇంచార్జి పిడి అందుబాటులో లేక రైతుల ఇక్కట్లు**

**-డిడిఏ,పిడి బాధ్యతలు, మూడేళ్లుగా మొక్కుబడి విధులు**

**-కలెక్టర్ సమీపంలోనే కుర్చీ ఉన్నా మారని తీరు**




మహబూబ్ నగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్) జిల్లాలోని వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న ఓ జిల్లాస్థాయి అధికారి పనితీరు పట్ల జిల్లా రైతులు పెదవి విరుస్తున్నారు. ఆ అధికారి వ్యవసాయ శాఖలోని రెండు ప్రధాన విభాగాలకు ఉన్నతాధికారిగా పనిచేస్తున్నారు. కాగా ఆ అధికారి విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యం కారణంగా జిల్లాలోని రైతన్నలకు శాపంగా మారింది. రైతులకు శిక్షణ ఇస్తూ పంటల సాగులో మెలుకువలు పాటించేలా చేస్తూ రైతులకు అండగా నిలవాల్సిన సదరు అధికారి మూడెళ్లుగా పట్నం బాట పట్టడంతో రైతులు అనుకున్న లక్ష్యలను సాధించలేక నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళ్లితే రైతు శిక్షణ కేంద్రం డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్(డీఏఓ)గా హుక్యా నాయక్ పనిచేస్తున్నారు. ఈ రైతు శిక్షణ కేంద్రం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న 5 జిల్లాల పరిధిలో రైతులకు పంటల సాగులో మెలుకువలు పాటించేలా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తుంది. అంతేకాకుండా రైతు శిక్షణ కేంద్రం డీడీఏతో పాటు ఆయన (ఆత్మ) అగ్రికల్చర్ టెక్నికల్ మెనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఆయన పనిచేస్తున్నారు. కాగా రాష్ట్రంలో జిల్లాల పునర్విభజన నుంచి ఆయన 'ఆత్మ' పీడీగా కొనసాగుతున్నారు.ఇదిలా ఉండగా గత మూడెళ్లకాలంగా ఆయన రాజధానిలోనే తిష్ట వేస్తూ వారం,పది రోజులకు విధులకు హజరై రిజిస్టర్ లో సంతకాలు చేస్తూ ప్రతినెల వేతనం పొందడం ఆ అధికారికి పరిపాటిగా మారింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడంతోనే ఆయన విధులకు డుమ్మాలు కొడుతూ జిల్లాలోని రైతులకు సకాలంలో శిక్షణ ఇచ్చేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయకుండా రైతులు నష్టపోయేలా చేస్తున్నరని జిల్లా రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కలెక్టరేట్ లో ఉన్నా ధర్జాగా డుమ్మాలు**

రైతుల శిక్షణ కేంద్రం ఉమ్మడి జిల్లా కార్యాలయం బండమీది పల్లిలోని పాత జేడీఏ కార్యాలయంలో కొనసాగుతోంది. అగ్రికల్చర్ టెక్నికల్ మెనేజ్‌మెంట్ ఏజెన్సీ కార్యాలయం మాత్రం జిల్లా కలెక్టరెట్ కంప్లెక్స్‌లోని జిల్లా వ్యవసాయాధికారి కార్యలయం ఆవరణలో కొసాగుతోంది. కాగా సదరు అధికారు అటు బండమీది పల్లిలోని రైతు శిక్షణ కేంద్రం కార్యాలయానికి హజరు కాక మరియు ఆత్మ పీడీ కార్యాలయంకు హజరుకాకుండా నెలల కొద్ది హైదరాబాద్‌కే పరిమితం కావడంతో రైతులు నిలువెల్ల నష్టపోతున్నారు. ఆత్మ పీడీ కార్యాయలం కలెక్టరెట్ కాంప్లెక్స్‌లో ఉన్న కలెక్టర్ అప్పుడప్పుడు కార్యాలయాలను తనిఖీలు చేయకపోవడంతో అధికారులు అడిరదే ఆట పాడిరదే పాటగా మారిందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకుని సదరు అధికారి విధులకు సక్రమంగా వచ్చేలా చూడాలని రైతున్నలు కోరుతున్నారు.

# పేద వారికి ఇచ్చిన ఇంటి స్థలాలపై పెత్తందారుల పడగ

**కేసముద్రం ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**
గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు అధికారులతో కలిసి దౌర్జన్యంగా ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు చెందకుండా చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో కేసముద్రం మండలం భూక్య రామ్ తండ గ్రామపంచాయతీ పరిధిలో ఇళ్ల స్థలాలను పొందిన లబ్ధిదారులు అదనపు కలెక్టర్ డేవిడ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం కేసముద్రం స్టేషన్, కేసముద్రం విలేజ్, భూక్యరాం తండా గ్రామాలకు చెందిన 45 మందికి ఇంటి స్థలాల నివాస పత్రాలను అందజేశారని తెలిపారు. గత డిసెంబర్, జనవరి నెలలో ఇళ్ల స్థలాల సీరియల్ నెంబర్లు, హద్దులను కేటాయించాలని తహశీల్దార్ ను కోరగా ఆర్ ఐ ద్వారా సర్వే చేయించి హద్దులు నిర్ణయించారు. హద్దులు కేటాయించిన తర్వాత ఇంటి నిర్మాణానికి ప్రయత్నం చేస్తుండగా ప్రస్తుత కాంగ్రెస్ నాయకుల ఒత్తిడితో అధికారులు ఇళ్ల నిర్మాణాలను అడ్డుకుంటున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలలో ఇంటి నిర్మాణానికి సహకరించి న్యాయం చేయాలని కోరుకున్నారు.

# విరాళాలు సేకరించి బోర్లు వేయించుకున్న ఆదివాసులు



**ఆదిలాబాద్26 ఫిబ్రవరి (నినాదం న్యూస్ )** వచ్చే వేసవికాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కోటానికి కొమరం భీం కాలనీవాసులు సొంత డబ్బులతో మూడు బోర్లు వేయించుకున్నారు వివరాలు ఇలా ఉన్నాయి ఆదిలాబాద్ జిల్లాలోని ,మావల మండలంలోని బట్టి సవార్ గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమికి చెందిన 72 సర్వే నంబరు లో ఆదివాసులు 22 ఎకరాలలో 2010 కుటుంబాలు గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న సంగతి విదితమే.తమ కాలనీ లో కనీస సౌకర్యాలు కల్పించాలని ,రోడ్లు వేయించాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు.ఎన్నో సార్లు ధర్నాలు చేసినా, అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించుకున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్ నుండి చలో ప్రగతి భవన్ కు తుడుందెబ్బ సంఘం పిలుపు మేరకు వందలాది మంది ఆదివాసులు పాదయాత్ర చేపట్టారు. నాలుగు రోజులు పాదయాత్ర ఆర్మూర్ కు చేరుకోగా, అప్పటి సీఎం కల్పిస్తామని పోలీస్ అధికారులు అర్ధ రాత్రి ఆదిలాబాద్ కు తరలించారు. రాష్ట్రంలో ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, జిల్లా మంత్రిగా ఆదివాసీ కి చెందిన సీతక్క ను ఇంఛార్జి గా రావడంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని కొండంత ఆశ ఆదివాసులకు నిరాశ కలిగినదని ఆదివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసారిగా అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి లో అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రికి తమ సమస్యలపై వినతి పత్రం ఇవ్వటానికి తుడుం దెబ్బ నాయకులు ముందుగా అనుమతి తీసుకున్న ముఖ్యమంత్రి ని కలుసుకునే అవకాశం అధికారులు ఇవ్వలేదు. కొముురం భీం కాలనీ సమస్యలు పరిష్కరించాలంటూ ఈ నెల 20 తేదీన హైదరాబాదులో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేశారు. తుడం దెబ్బ ఆధ్వర్యంలో సోమవారం ఆదివాసులు సమావేశమై ఇంటింటికి విరాళాలు సేకరించుకొని కాలనీలో మూడు బోర్లు వేయించుకొని చేతిపంపులను ఏర్పాటు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు గొడం గణేష్ మనోజ్ యిందిరా ,రేణుక తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు

# మాస్ కాంపెయింగ్ కు రంగం సిద్ధం!

**-ఉత్తీర్ణత పెంచుకునేందుకు**

**అధ్యాపకుల పరస్పర సహకారం!**


**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్.**

**నిమిషం నిబంధన అమలు!**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి ,ఫిబ్రవరి 26 ( నినాదం న్యూస్):**

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 28 నుండి మార్చి 19 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షల సందర్భంగా ఎలాంటిఎలక్ట్రానిక్ పరికరాలు ,సెల్ఫోన్లను పరీక్ష హల్ లోకి అనుమతించరు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు. నిమిషం నిబంధన అమల్లో ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు అరగంట ముందుగానే చేరుకోవాలని సూచిస్తున్నారు. ఆలస్యమైతే విద్యార్థులను పరీక్ష హాల్లోకి అనుమతించమని తెలిపారు. కొముురం భీం జిల్లాలో 19 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్లో 05, కాగజ్నగర్ లో 06, జై నూర్, సిర్పూర్ ,కౌటాల ,బెజ్జూర్, తిర్యాని , దహగావ్ ,కెరమెరి, రెబ్బెనలో ఒక్కో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం పదివేల 423 మంది విద్యార్థులు, ఈ పరీక్షలు కు హాజరుకానున్నారు. ప్రథమ సంవత్సరం 4567, ఒకేషనల్ 852, ద్వితీయ సంవత్సరం 4310, ఒకేషనల్ 852 మంది ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అయితే గత ఆరు సంవత్సరాలుగా రాష్ట్రంలోనే కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా టాప్ 5 ర్యాంకులో ఉంటుంది. గత సంవత్సరం రాష్ట్రంలో కొమరం భీం ఆసి ఫాబాద్ జిల్లా రెండో స్థానం లో నిలిచింది. పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ పాల్పడకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మూడు, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు రెండు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలియజేశారు. కాగా అధికారులు చెబుతున్న దానికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న దానికి పొంతన కుదరడం లేదు. గత ఆరు సంవత్సరాలుగా టాప్ ఫైవ్ లో రావడానికి ముఖ్య కారణం మాస్ కాపీయింగ్ యేనని తెలుస్తోంది. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలోని పరీక్ష కేంద్రాలలో అధ్యాపకులే మాస్ కాపీయింగ్ను ప్రోత్సహిస్తున్నారు. ముఖ్యంగా తిర్యని, జైనూర్, కౌటాల ,బెజ్జూర్ ,దాహేగాం, కేరమెరి కేంద్రాలలో మాస్ కాపియింగ్ జరుగుతుంది.సిట్టింగ్ స్క్వడ్లను ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసిన మాస్ కాపీయింగను నిరోదించలేకపోతున్నారు. జమ్బ్లింగ్ పద్ధతి అవలంబించిన,తమ తమ కలశాలల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అధ్యాపకులు ప్రైవేట్ కళాశాల యాజాన్యం లు అంతర్గతంగా అవగాహన కుదుర్చుకొని పరస్పరం ఒకరి కి ఒకరు సహకరించుకుంటూ న్నారు. వాస్తవానికి కొమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని మరి ముఖ్యంగా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందడం లేదు,విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షిస్తే వాస్తవాలు బహిర్గతం అవుతాయి.కేవలం ఉత్తీర్ణత శాతం పెంచేందుకు మాస్ కాపీయింగ్ కొనసాగుతున్నది.ఆయా కళాశాలల అధ్యాపకులు పరస్పర అవగాహనతో సహకారం అందిస్తూ,మాస్ కాపీయింగ్ పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఉన్నతాదికారులు పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన రోజున భారీ సంఖ్యలో విద్యార్థులు ఆ సబ్జెక్ట్ లో ఫెయిల్ అవుతున్నారు. కోమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా 06 సంవత్సరలుగా టాప్ 05 లో రావడంతో , ప్రభుత్వానికి ఇంటలిజెన్స్ ద్వారా జిల్లాలో జరుగుతున్న అక్రమాలు పట్ల సమచారం అందినట్లు తెలుస్తోంది. ఐనా ప్రభుత్వము మాస్ కాపీయింగ్ పట్ల దృష్టి సారించకపోవడం శోచనీయం.మాస్ కాపీయింగ్ వలన తెలివైన విద్యార్థులు నష్టపోతున్నారు,అధ్యాపకులు మాస్ కాపీయింగ్ కు సహకారం అందిస్తూడడం వలన,విద్యార్థులు పరీక్షలు అంటే తేలికగా తీసుకుంటున్నారు.పరీక్షలలో కాపీయింగ్ జరుగుతుందన్న ధీమాతో విద్యార్థులు ఉన్నారు.నిజాయితీగా కష్టపడి చదివే విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ఉన్నతాధికారులు పరీక్ష కేంద్రాలను తరుచుగా తనిఖీలు చేయాలని విద్యార్థుల తల్లదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

# బెల్లంపల్లి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని పలువురు లబ్ధిదారులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోమవారం కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు బెల్లంపల్లి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిచ్చయంతో పనిచేస్తుందని అన్నారు.అదేవిధంగా మున్సిపాలిటీ లోని వార్డులలో అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరుస్తామని,అదేవిధంగా రక్షిత గోదావరి మంచినీటి సరఫరాను స్థానిక మున్సిపాలిటి ప్రజలకు అందజేయడానికి ప్రతి పాదనలు తయారు చేయడం జరిగిందని,త్వరలోనే మంచినీటి సరఫరా మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.బెల్లంపల్లి మండలంలో 108, కాసిపేట మండలంలో 78,నెన్నెల మండలంలో 47 కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 2కోట్ల 33లక్షల 27వేల 28రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను సంబంధిత లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ హరికృష్ణ,తాహసిల్దార్ కెవై ప్రసాద్,మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత,కౌన్సిలర్లు పత్తిపాక రేణుక,రాము నాయక్,కృష్ణ,మాజీ జెడ్ పి టి సి కారుకూరి రాంచందర్,నాయకులుపాల్గొన్నారు.

## సీఎంను కలిసిన కాంగ్రెస్ నేత పురుమల్ల శ్రీనివాస్



**కరీంనగర్, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్ ):**
కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ నేడు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు అభివృద్ధిపై రేవంత్ రెడ్డి తో పురుమల్ల శ్రీనివాస్ చర్చించగా సానుకూలంగా స్పందించిన సీఎం త్వరలోనే అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని హామీ ఇవ్వడం జరిగింది.పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మంచి రోజులు రానున్నాయని అభ్యర్థి ఎవరైనా కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పార్టీ అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని భరోసా ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి తెలిపినట్లుగా పురుమల్ల శ్రీనివాస్ అన్నారు.ముఖ్యమంత్రిని కలిసిన వారిలో పురుమల్ల శ్రీనివాస్ తో పాటు,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కే. సిరాజ్ హుస్సేన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## పశువులకు మేతగా వరి....

**నీరు లేక ఎండిన పంట పొలాలు..**



**కోదాడ, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):**
నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని కోదాడ మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వేసిన వరి పైరు పంట చేతికి వచ్చేసరికి నీరు అందక ఎండిపోయే పరిస్థితి నెలకొన్నది.బోర్లలో, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి పోయేసరికి రైతులు చేసేదేమీ లేక కొంతమేర పంటపై ఆశలు వదులుకొని పశువులకు మేతగా మేపుతున్నారు. కోదాడ మండలం దొరకుంట గ్రామంలో కనిపించిన ఈ దృశ్యం, రైతుల పడుతున్న బాధలను తెలిపే విధంగా కనిపించింది.

## మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం..

**-కోతులు, కుక్కల నివారణలో విఫలం.**

**-యదేచ్ఛగా సంచరిస్తున్న పందులు.**

**-ఫాగింగ్ లేక పెరుగుతున్నా దోమలు...**

**కోదాడ, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):**

కోదాడ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో ప్రజలకు కోతులు, కుక్కల వల్ల ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వాటిని అరికట్టాల్సిన అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా పట్టణంలో అవి యదేచ్ఛగా సంచరిస్తున్నాయి. వాటిని అరికట్టేందుకు 10 లక్షల బడ్జెట్ కేటాయించినా వాటిని అరికట్టలేక పోతున్నారు. మరోవైపు పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థ సక్రమంగా లేకపోవడం తో పందులు, దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. రాత్రి అయితే చాలు వీధులలో, ఇళ్లలో దోమలు వీర విహారం చేస్తున్నాయి. వాటిని నిర్మూలించేందుకు కనీసం ఫాగింగ్ కూడా చేయడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. దోమల సంచరిస్తూ ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడే ఆసుపత్రులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన చర్యలు. తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఆర్మూర్ మున్సిపల్ కైవసం చేసుకున్న కాంగ్రెస్





- భయం వీడి ధైర్యంతో తెగించిన కౌన్సిలర్లు.
- 17 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక.
- గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్న బిఆర్ఎస్
- వినయంతో " వల " విసురుతున్న వినయ్ రెడ్డి,

**ఆర్మూర్, పీబ్రవరి 26(నినాదం న్యూస్)** ఆర్మూర్,నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి,గట్టి షాక్ తగిలింది. ఆర్మూర్ మున్సిపల్ లోని 17 మంది బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు సోమవారం ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, ఆధ్వర్యంలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను,తో పాటు ఖందేష్ సంగీత శ్రీనివాస్, వన్నెల్ దేవి లావణ్య శ్రీనివాస్, మేడిదాల సంగీత






రవి గౌడ్, ఇట్టేడి నర్సారెడ్డి, బండారి ప్రసాద్, కొనపత్రి కవిత కాశీరాం, లిక్కి శంకర్, ఇంతియాజ్, ఆకుల రాము, వనం శేఖర్, సుంకరి ఈశ్వరి రంగన్న, ఆయేషా శిరిన్ (ఫయాజ్), పుల్లి బేగం (రహమాన్), నజీవీన్ సుల్తాన్ అతిక్, కొంతం మంజుల మురళి, లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తాహిర్ బిన్ అందాన్, గడుగు గంగాధర్, నిజాంసాగర్ డిస్ట్రిబ్యూటరీ మాజీ చైర్మన్ యాల్ల సాయిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఆర్మూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబాగౌడ్, మామిడిపల్లి మాజీ చైర్మన్ జ్యోతి మారుతి రెడ్డి, బాబా ఖాన్, గిరి, కోలా వెంకటేష్, అజ్జు భాయ్, ఫయుమ్, మీర్స్ మాజీద్, సలీం, బాలకిషన్, మీసాల రవి, జిమ్మీ రవి, ఉపేందర్, రాజు భాయ్, శ్రీకాంత్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలి: జైపాల్ రెడ్డి



**మునగాల, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** గ్రామాలలో ఏర్పాటుచేసే సిసి రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు సంబంధిత కాంట్రాక్టర్లు విదిగా పాటించాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మునగాల మండల పరిది లోని కొక్కిరేణి గ్రామంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఎన్ఆర్జిఈసి నిధుల నుండి విడుదల చేసిన 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డును పద్మావతి సూచన మేరకు జైపాల్ రెడ్డి పరిశీలించారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ... మండల పరిధిలోని గ్రామాలలో ఇంకా పూర్తికాని, నిర్మాణం కానీ సిసి రోడ్లు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని, ఎమ్మెల్యే సహాయ వాటిని సత్వరమే పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. వీటితోపాటు గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పన, రానున్న వేసవికాల త్రాగునీటి ఎద్దడిని పూర్తిగా నివారించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కితా రమేష్, కొక్కిరేణి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నూక రంగయ్య, గడ్డం శ్రీను, పొన్నం వెంకటరమణ, సాయి వీరభద్రం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రైతులపై కాల్పులను ఖండిస్తూ ట్రాక్టర్ ర్యాలీ



**మునగాల,ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** డిల్లీలో జరుగుతున్న రైతు ఉద్యమంలో పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన హర్యానాకు చెందిన యువరైతు శుభకరణ సింగ్ మృతికి నిరసనగా మునగాల రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం మునగాల మండల కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ....శాంతియుతంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహిస్తున్న రైతులపై ప్రభుత్వం విచక్షణా రహితంగా కాల్పులు జరిపించి, ఒక రైతు ప్రాణాలు తీసిందని, మరో నలుగురు రైతుల పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.2022 వ సంవత్సరం ఢిల్లీలో సుమారు 200 పైగా రైతు సంఘాల ఆధ్వర్యంలో 13 నెలల పాటు జరిగిన సుదీర్ఘ పోరాటం లో 700 మంది రైతులు మృత్యువాతపడ్డారని తదనంతరం మోడీ ప్రభుత్వం దిగివచ్చి రైతుల యొక్క న్యాయమైన కోర్కెలు అన్నింటినీ పరిష్కరిస్తానని రాతపూర్వకంగా హామీ ఇచ్చి ఏడాది గడుస్తున్న నేటికీ ఏ ఒక్క హామీని అమలు చేయుటలో పూర్తిగా విఫలం చెందారని, ఇప్పటికైనా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతుల రుణాలన్నింటినీ మాఫీ చేయాలని, రైతులకు తిరిగి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, రాబోయే రోజుల్లో ఢిల్లీలో జరుగు రైతు సంఘఉద్యమాలకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, బుర్రి శ్రీరాములు, షేక్ సైదా, చందా చంద్రయ్య, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, గడ్డం వెంకన్న,దేవరం శ్రీనివాసరెడ్డి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్, రైతు సంఘం నాయకులు కాసర్ల వెంకట్, గ్రామ శాఖ కార్యదర్శి కిన్నెర వెంకన్న, సిఐటియు నాయకులు బచ్చలకూర స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

### దేశవ్యాప్తంగా గిరిజనుల ఆదివాసులకు

# వైద్య విద్య ఉపాధి కల్పించాలి

**మహేశ్వరం ఫిబ్రవరి 26 ( నినాదం న్యూస్):** దేశవ్యాప్తంగా గిరిజనుల ఆదివాసులకు వైద్య విద్య ఉపాధి కల్పించాలని కృష్ణ నాయక్ అన్నారు సోమవారం డివైఎఫ్ఐ అఖిల భారత గిరిజన యువజన సమ్మేళనం ఈరోజు ముంబైలో ప్రారంభమైంది. అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షుడు కామ్రేడ్ అశోక్ ధావలే ఈసదస్సును ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఈ సదస్సుకు హాజరైన ప్రతినిధులు ట్రైబల్ యువత ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ప్రతినిధులు రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రిష్ణా నాయక్ మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా గిరిజనులు ఆదివాసీలు వ్యతిరేకంగా బిజెపి ఆర్ఎస్ఎస్ విభజన రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. ఆదివాసి గిరిజన వర్గాలకు సామాజిక ఆర్థిక మరియు రాజకీయ న్యాయం కోసం సమగ్రంగా ప్రోత్సహించకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు .కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగహక్కులు మరియు చట్టాలనుకాలరాయడంతో గిరిజనులు ఆదివాసులు అట్టడుగు వర్గాలపై దాడులు దౌర్జన్యాలు కొనసాగుతున్నాయన్నారు.దేశంలో గిరిజనులు, ఆదివాసి వర్గాలు విద్య, వైద్యం అందక వెనుకబడి ఉన్న పరిస్థితి దేశంలో, రాష్ట్రంలో ఉందన్నారు.



బిజెపి ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులు, ఆదివాసుల సంస్కృతిని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నదని అన్నారు. దేశవ్యాప్తంగా గిరిజనులు ఆదివాసులకు విద్య వైద్యం ఉపాధి కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా ట్రైబల్ యూత్ కన్వెన్షన్ తీర్మానం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్, ప్రతినిధులు రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రిష్ణా నాయక్,రాష్ట్ర కమిటిసభ్యులు నరేష్ పటేల్,క్రిష్ణబాబు,ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ ఛాంపియన్‌గా చిద్విలాసిని.. అభినందించిన నర్సిరెడ్డి జయంతిలు

**మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్ ):** మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు చైతన్య హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం) ఏడవ తరగతి చదువుతున్న కుమ్మరికుంట్ల చిద్విలాసిని కోదాడలో యూనిక్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచారు. సోమవారం చైతన్య పాఠశాల కరస్పాండెంట్ రెడబోతు నర్సిరెడీ, ప్రిన్సిపాల్ జయంతిలు అభినందించారు.200 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న పోటీలలో చిద్విలాసిని ప్రతిభ కనబరచడం అభినందనీయం అని చెప్పారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ప్రతిభ పాటవాలను గుర్తించ



డంతోపాటు వారిని ప్రోత్సహించి ఉన్నత స్థాయికి తీసుకపోయేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా మిట్కానిగూడ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు

**తెల్లవారుజాము నుండి స్వామివారి ప్రత్యేక వేడుకలు.**

**భక్తిశ్రద్ధలతో బోనాల ఊరేగింపు.**



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సూరారం డివిజన్ సరిహద్దు మెకాని గూడా రాజీవ్ గాంధీ నగర్ లో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా వందలాదిమంది భక్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. మల్లి కార్జున స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం తెల్లవారుజాము నాలుగు గంటలకు స్వామివారి మేలుకొలుపు కార్యక్రమంతో జాతర ఉత్సవాలు ప్రారంభమైనాయి. ఉదయం ఎనిమిది గంటలకు కొట్నం పెట్టుట, 11 గంట లకు స్వామివారి కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు సదర్ కట్నం వేడుకలను నిర్వహిం చారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నసంతర్పణ, రెండు గంటలకు అగ్నిగుండాలు, మూడు గంటలకు గొలుసు తెంపుట వంటి వేడుకలు ఆల య కమిటీ భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. సాయం త్రం ఐదు గంటలకు ఆలయ ప్రాంగణంలో వెలిసిన దేవతామూర్తులు మైసమ్మ చిత్తారమ్మ ఎల్లమ్మ నాగదేవతల ను కొలుస్తూ బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయాలకు చేరుకొని అమ్మవార్లకు బోనాలు సమర్పించుకున్నారు. ఈ వేడుకలకు పలువురు ప్రజాప్రతినిధులు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలు సందర్భంగా పోతరాజుల నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

# శ్రీ విజయ గణపతి ఆలయ శంకుస్థాపనకు కార్పొరేటర్‌కు ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ చింతల్ డివిజన్ న్యూ వివేకానంద నగర్ లో శ్రీ విజయ గణపతి ఆలయం శంకుస్థాపన ఆహ్వాన పత్రికను125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కి ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.

**వెల్ఫేర్ అసోసియేషన్ భవనం ప్రారంభించిన కార్పొరేటర్**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ను డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు అంజన్ గౌడ్, నవాబ్, గోపాల్, నరసింహ, నగేష్, యాదయ్య, గణపతి, నర్సింగ్, మహేందర్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, చిన్న వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**శ్రీ మల్లికార్జున స్వామి జాతర వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్.**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం, సూరారం డివిజన్ సరిహద్దుల్లో మెట్ కాని గూడా రాజీవ్ గాంధీ నగర్ లో వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి వారి జాతర సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్వామివారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, నవాబ్, నగేష్, మహేందర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగులు, నేతలు ఆధ్వర్యంలో

# ఎమ్మెల్యే 'బత్తుల'కు సన్మానం



**మిర్యాలగూడ ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** సంత్ సేవాలాల్ 285వ జయంతి విజయవంతం కావడానికి కృషి చేయడంతో పాటు కార్యక్రమం నిర్వహణకు అదనకు ఖర్చులు కాగా అందించి సహకరించిన మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డిని సంత్ సేవాలాల్ ఉత్సవ కమిటీ, బంజారా సంఘాలు, బంజారా ఉద్యోగుల సంఘాల అధ్వర్యంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ జయంతి నిర్వహణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎన్నడూ జరగని విధంగా జయంతి వేడుకలు జరగడానికి ఎమ్మెల్యే విశేష కృషిచేశారనిచెప్పారు.ప్రభుత్వం నుండి 2.40 లక్షల రూపాయల నిధులు రాగా మరో నాలుగు లక్షలకు పైగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అదనంగా భరించి ఉత్సవాలు జరిపించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే కృషికి తాము కృతజ్ఞతులమై ఉంటామని చెప్పారు. భవిష్యత్ కార్యక్రమాలకు మరింత సహకారం అందించాలని వారు కోరారు.కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు నాగు నాయక్,సిద్దు నాయక్. దశరథ్ నాయక్,సీత నాయక్, సీతారాములు నాయక్, బాలు నాయకులు, సిద్దు నాయక్, కౌన్సిలర్ రవి నాయక్, రవి తేజ నాయక్, సీతారాములు, ఎంఈఓ బాలాజీనాయక్,ప్రధానోపాధ్యాయులు వెంకన్న నాయక్,గోపీ నాయక్, కూర్య నాయక్, నాగరాజు, బన్సిలాల్, మాంగ్య నాయక్,బాలు నాయక్, మత్రు నాయక్,మాక్లానాయక్, విజయ్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**సేవ లాల్ దేవాలయ నిర్మాణానికి కృషి**

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అందరూ నాయకులు, ప్రజల భాగస్వామ్యంతో అందరూ కోరుకునే ప్రదేశంలో సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. బంజారా సంఘం నాయకులు,ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు కలిసి కమిటీగా ఏర్పడి దేవాలయ నిర్మాణానికి పూనుకుంటే తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. నిర్మాణ స్థలం లింగబాచ్చ్య గుడిన లేదా మరో చోట నిర్మిస్తారా అనే విషయాన్ని బంజారా నాయకుల తేల్చి చెప్పాలని వచ్చే ఏడాది అట్టి దేవాలయంలో సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి అక్కడే జయంతి ఉత్సవాలు జరుపుకుందామని చెప్పారు.

## విషం సేవించిన గుర్తుతెలియని వ్యక్తి



**జవహర్ నగర్ ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** విషం తాగి అపస్మారక పరిస్థితిలో పడి ఉన్నా గుర్తుతెలియని వ్యక్తి, ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది ఎస్ హెచ్ ఓ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా లోని సాకేత్ ప్రణామ్ రోడ్డులో ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు సుమారు 30 సం.రాలు అతడు తేదీ.25-02-2024 రోజున జమ్మిగడ్డ సాకేత్ ప్రానమ్ వద్ద ఎదో గుర్తు తెలియని విషము త్రాగి అపస్మారక స్థితి లొ పడి ఉన్నాడని 100 కాల్ వచ్చిందని వెంటనే జవహర్ నగర్ పోలీసులు అప్రమత్తమై 108 వాహనము వారిని పిలిచి అట్టి గుర్తు తెలియని వ్యక్తిని చికిత్స గురించి గాంధీ ఆసుపత్రి లొ చేర్పించడం జరిగినదని , ప్రస్తుతం అతడు అస్మరక స్థితి లోనే గాంధీ ఆసుపత్రి లొ చికిత్స పొందుచున్నాడన్నారు . ఎవరైనా అతనిని గుర్తించినట్ల యితే ఈ నగర్ పోలీస్ స్టేషన్- 8712662188 ఇన్స్పెక్టరు - 8712662097, ఎస్ ఐ - ఇద్రిస్ - 8712662101 ఏ ఎస్ ఐ - ఇమామ్ - 9440996390. ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వలని ఎస్ హెచ్ ఓ సీతారాం పేర్కొన్నారు .

## ప్రెస్అకాడమిచైర్మన్ నిబద్ధతకు దక్కిన గౌరవం



**ఆర్మూర్, ఫిబ్రవరి26( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ గా ప్రజాపక్షం ఎడిటర్ సీనియర్ జర్నలిస్ట్ ప్రముఖ సంపాదకులు కె శ్రీనివాస్ రెడ్డి ని. రాష్ట్ర ప్రభుత్వం నియమించినందుకు. తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ టియుడబ్ల్యూ జే నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు. నావనాథపురం ప్రెస్ క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు. ఆర్మూర్ ప్రజాపక్షం పాత్రికేయుడు .సంజీవ్ పార్దేమ్. హర్షం వ్యక్తం చేస్తూ. వారికి శు భాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో ప్రవేశించగానే దేశంలో జర్నలిస్టులకు ఉన్న అతిపెద్ద సంఘం ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘానికి కే శ్రీనివాసరెడ్డి క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## తాత్కాలిక కమిటీ ఆధ్వర్యంలో

# భవిష్యత్ కార్యాచరణ

**అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్లూరి ప్రేమ్ రాజ్**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీల నిర్మాణం త్వరలో చేపట్టనున్నట్లు అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ ఎల్లూరి ప్రేమ్ రాజ్ తెలిపారు. మండలంలోని ముల్కనూర్ నూతన అంబేద్కర్ భవన్ లో ఆదివారం అంబేద్కర్ సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అంబేద్కర్ సంఘం తాత్కాలిక కమిటీని నియమించారు. అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ గా ముల్కనూర్ గ్రామానికి చెందిన ఎల్లూరి ప్రేమ్ రాజ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ప్రేమ్ రాజ్ మాట్లాడుతూ మండలంలో తాత్కాలిక కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తు కార్యచరణ రూపొందించనున్నట్లు వెల్లడించారు. త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి గ్రామ కమిటీల నిర్మాణం చేస్తామన్నారు. గ్రామ కమిటీల నిర్మాణం అనంతరం పూర్తిస్థాయి మండల కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

### వెంకన్న హుండీ దొంగలను

# పట్టుకున్న పోలీసులు

## ఎస్సైని అభినందించిన ఎసిపి, సీఐ




ధర్మారం ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్): జల్సాలకు అలవాటు పడి ఎలాగైనా సులభ మైన మార్గంలో డబ్బు సంపాదించాలని ఆశతో దొంగతనాన్ని వృత్తిగా ఎంచుకొని శ్రీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దొంగ తుర్తి ఆలయంలో ఈనెల 23వ తేదీ రాత్రి దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తులను ఎట్టకేలకు పోలీసులు ఈరోజు పట్టుకున్నారు. నేరస్తులను కనిపెట్టడంలో భాగంగా డాగ్స్ కార్డు వేలిముద్రల సేకరణ టీమును ఎసిపి కృష్ణ గారి ఆదేశాల మేరకు రెండు బృందాలను రంగంలోకి దింపి ఎట్టకేలకు ఈరోజు నేరస్తులను అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మానుపాటి రాజు, ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామం నివాసి ఇతనికి కొడుకు వరుస అయినా ఉమేష్ దిగంబర పులి వార్, ముదిరాజ్ పొందూరు న మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాకు చెందిన అతను ఇద్దరూ పెద్ద పెల్లి లో సుభాష్ నగర్ లో నివాసం ఉంటున్నారు డబ్బు సంపాదించాలని అత్యాశతో, శ్రీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి దొంగతుర్తి ఆలయాన్ని దొంగతనానికి ఎంచుకున్నారు, ఉమేష్ ను గుడి వైపు మెయిన్ రోడ్డు నుండి ఎవరు రాకుండా చూడాలని, కాపలా ఉంచారు. రాజు గుడి యొక్క ద్వారా తలుపులను తాళం ఒక బండరాయితో పగలగొట్టి లోపలికి వెళ్లి మండపంలో గల రెండు హుండీలను దొంగతనం చేసి నారు. వీరు టీవీఎస్ ఎక్సెల్ మోపెడు ను కొనుగోలు చేసి దొంగిలించిన హుండీలను ఈరోజు వరకు దొంగ తుర్తి గ్రామ శివారులో దాసి ఉం చారని, ఎవరికి అనుమానం రాకుండా ఒక బీరలో హుండీలను కట్టి ఎక్సెల్ మోపెడు పైన తీసుకెళ్తుండగా దొంగ తుర్తి శివారులో పోలీసులకు చిక్కారు. ఇంత తొందరగా కేసును చేదించిన ఎస్సై సత్యనారాయణ ను కానిస్టేబుల్ రాజు ప్రభాకర్ సతీష్ రమేష్ తిరుపతి లను ఎసిపి కృష్ణ సీఐ ఆర్ కృష్ణ, వీరిని అభినందించారు.

## త్వరలో మల్యాలకు

# మినీ స్టేడియం

### వన్ క్రికెట్ టోర్నీ.. విజేత ముత్యంపేట

మల్యాల, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్ )మల్యాల మండలంలో త్వరలో మినీ స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కరీంనగర్ కు చెందిన ప్రముఖ వైద్యులు మర్రి మహేష్ రెడ్డి వన్ ఆస్పత్రి తరుపున యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెల్మ కృష్ణారెడ్డి నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన ఆయన మాట్లాడుతూ యువత క్రీడా స్ఫూర్తితో మెలిగి అన్ని రంగాల్లో విజయం సాధించాలని కోరారు. క్రికెట్ టోర్నీ లో పాల్గొన్న 56 జట్లలో మండలానికి చెందిన మూడు జట్లు అత్యుత్తమ ప్రదర్శన చూపించాయని వెల్మ కృష్ణారెడ్డి ఎమ్మెల్యే తో చెప్పగా స్పందించిన ఆయన త్వరలో మండలంలో మినీ స్టేడియం నిర్మించి క్రీడలకు మరింత ప్రోత్సాహం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు వీరభత్తిని శోభారాణి, దారం ఆదిరెడ్డి, చిలువేరి నారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్మ లక్ష్మారెడ్డి, ఎడిపెల్లి రాజిరెడ్డి, ముత్యపు శంకర్, బత్తిని శ్రీనివాస్, లక్ష్మణ చారి,సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఒక న్యాయం...ధర్మారెడ్డి అనుచరులకు ఒక న్యాయమా...

**అధికారంలో ఉన్నప్పుడు ఇవన్నీ గుర్తుకు రాలేదా...**

**బాణసంచా కాల్చిన మహిళా సంఘాలు...**

పరకాల ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్) : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులు పదేళ్లుగా అధికారం లో ఉన్నప్పుడు మహిళల పైన దాడులు,దౌర్జన్యాలు, అరాచకాలు చేసినప్పుడు అప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎందుకు పట్టించుకోలేదని మహిళా సంఘాల నాయకురాలు మాదాసి హేమలత ప్రశ్నించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే ప్రధాన అనుచరులు సమ్మక్క సారలమ్మ జాతర వద్ద వన్నె దేవతలు దర్శించుకుని పోవాలి కాని, విచ్చలవిడి నినాదాలు చేస్తూ పోలీసులను అవమానపరుస్తూ ఎట్లా నినాదాలు చేస్తారని ప్రశ్నించారు. అడ్డువచ్చిన పోలీసులను నెట్టివేసి దౌర్జన్యం చేస్తే



తప్పు లేదు కానీ పోలీసులు రెండు దెబ్బలు వేస్తే సస్పెండ్ చేయాలని అంటారా ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ధర్మారెడ్డి అనుచరులు మహిళల పైన దాడులు దౌర్జన్యాలు చేసినప్పుడు ఎందుకు వారిని టిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయలేదు వారిపై చర్యలు తీసుకోలేదని మాదాసి హేమలత ప్రశ్నించారు. పోలీసులకు మద్దతుగా మహిళ లోకం అందులో భాగంగానే ఆత్మకూరు మండల కేంద్రంలో తోటి మహిళలతో కలిసి జాతీయ రహదారిపై బాణాసంచా కాల్చి మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అనుచరులపై పోలీసులు తీసుకున్న చర్యను అభినందిస్తూ సంబరాలు జరుపుకున్నారు. పరకాల నియోజకవర్గం లోని మహిళలందరూ పోలీసులకు మద్దతుగా ఉందాం అప్పుడే ఇలాంటి నీచులపై కఠిన చర్యలు తీసుకుంటారు మహిళలకు రక్షణ కల్పిస్తారన్నారు. మహిళలు ఎవరికి భయపడవలసిన పనిలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారు. పది సంవత్సరాలు పాటు నరకం అనుభవించిన మహిళలు పోలీస్ చర్యలతో ఊపిరి పీల్చుకుంటున్నారన్నారు ..॥

# పక్కాగా యాసంగి పంటల నమోదు

### మండల వ్యవసాయ అధికారి అఫ్జల్ పాషా

భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ప్రస్తుత యాసంగిలో సాగవుతున్న పంటల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ఆన్లైన్లో పొందుపరుస్తున్నాట్టు వ్యవసాయ అధికారి అఫ్జల్ పాషా తెలిపారు. గత పదిరోజుల నుంచి ఏఈవోలు గ్రామాల్లోకి వెళ్లి సర్వే నెంబర్లు, సాగు చేస్తున్న పంటల వారీగా వివరాలను సేకరిస్తున్నారు. రైతుల పొలాల వద్దకు వెళ్లి ఏఈవోలు ట్యాబ్లలో వివరాలు, ఫొటోలు తీసుకుంటున్నారు. యాసంగి పంటల వివరాల సేకరణ పకడ్బందీగా జరిగితే వచ్చే ఏడాది వానాకాలంలో సాగు చేసే పంటల వివరాలు కూడా ఆన్లైన్లో పొందుపరిచానున్నారు. భీమదేవరపల్లి



మండలంలోని 6 క్లస్టర్లలో పంటల సాగు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఆన్లైన్లో పక్కాగా నమోదు చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎండి. అఫ్జల్ పాషా తెలిపారు. భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 16267 ఎకరాల పంటలను



ఆన్లైన్లో నమోదు చేసినట్లు వెల్లడించారు. యాసంగిలో పంటలు సాగు చేస్తున్న ప్రతీ గ్రామాన్ని క్షేత్రస్థాయిలో ఏఈవోలు సందర్శిస్తున్నారు. గ్రామం పేరు, సర్వే నంబర్, రైతు పేరు, సాగవుతున్న పంట విస్తీర్ణం, పంటకు వచ్చే దిగుబడి(అంచనా), పంట విత్తుకున్న తేదీ, వారం వివరాలను ట్యాబ్లో నమోదు చేస్తున్నారు. ఫొటోలు తీసి వాటిని కూడా ట్యాబ్లో నమోదు చేయడం,ఏఈవోలు సేకరించిన వివరాలను గ్రామాల వారీగా ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు.

# ఘనంగా ఆనంద రెడ్డి జన్మదిన వేడుకలు

### శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొలను గోపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ యువనేత ఆనంద్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ ముఖ్య నేతల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఆనంద రెడ్డి తన జన్మదిన వేడుకలు సందర్భంగా సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని వారి కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. కొలను గోపాల్ రెడ్డి ఆనంద్ రెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ,బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్,రిపోర్టర్ లాలయ్య,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చలి వాగు పంప్ హౌస్ పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్



పరకాల ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్) : పరకాల పురపాలక సంఘం పరిధి చలివాగు వాటర్ ట్యాంక్ పంప్ హౌస్ పైపులైన్లు మరియు ట్రాన్స్ఫర్ నూతనంగా నిర్మిస్తున్నటువంటి స్మశాన వాటికను పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ , మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నరసింహ, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య,, మున్సిపల్ ఏఈ వంశీ, విద్యుత్ శాఖ అధికారులు డీఈ గారు, ఏఈ గారు, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ ఎండి షబ్బీర్ అలీ, విద్యుత్ శాఖ లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినిలకు అవగాహన సదస్సు..

## డా. శివకృష్ణ న్యూరో సైకియాట్రిస్ట్






**పాలేరు ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** నేలకొండపల్లి లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల /కళాశాల నందు ప్రిన్సిపాల్ ప్రమీల ఆధ్వర్యంలో శాన్వి హాస్పిటల్ న్యూరో సైకియాట్రిస్ట్ శివకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే పదవ తరగతి,ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. డాక్టర్ శివకృష్ణ, మాట్లాడుతూ, ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థినిలు పరీక్షలకు హాజరుకావాలని అలాగే మనోధైర్యం కలిగి, ఆత్మవిశ్వాసంతో ఉండాలని, మానసిక ఒత్తిడిని అధిగమించాలని, సరైన మోతాదులో ఆహారం తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈవూరి ప్రమీల, ఉపాధ్యాయులు కలిసి డాక్టర్ శివకృష్ణను శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీల, పి.పి.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల.రమణ,తిరుమలాయపాలెం గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల. వేణుగోపాల్, పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మెన్ సుధాకర్, తిప్పర్తి సైదులు, ముదిగొండ పేరెంట్స్ కమిటీ చైర్మన్ తంగిరాల నరసింహారావు, శాన్వి హాస్పిటల్ మేనేజర్ చింతమల్ల అంజయ్య, మార్కెటింగ్ మేనేజర్ వెంకటనారాయణ మరియు ఆధ్యాపక బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కిషన్ రెడ్డికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుల నిరసన

**మల్లాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ సందర్శన కు నిరసనగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ముందు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కిషన్ రెడ్డి కి వ్యతిరేకంగా సోమవారం నిరసన తెలిపారు. రాష్ట్రంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ ల పునరుద్ధరణ సిఫార్సు ల కమిటీ వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చైర్మన్ గా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు, సభ్యులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి, టీపీసీసీ ఫిషేర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు దామెరా రాజశేఖర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్న రెడ్డి, మల్లాపూర్ మండల ఫిషేర్మన్ అధ్యక్షులు రొడ్డ రాజు, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజు, రేగుంట గ్రామ శాఖ అధ్యక్షులు పొన్నం



భూమనందం, కల్లెడ గంగాధర్, యండి జాఫర్, పల్లె శేఖర్, నెరేళ్ల రాజారెడ్డి, ఇప్పపల్లి గణేష్, కోరే రాజ్ కుమార్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

**సిర్పూర్, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్):** సిర్పూర్ నియోజకవర్గం చింతలమానేపల్లి మండలంలోని గంగాపూర్ (అంబగట్ట) గ్రామంలో ఆరె సంఘం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణం కోసం సోమవారం భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చాప్లే రోజా సుధాకర్, అంబగట్ట గ్రామస్థులు బింకరి బిమయ్య, ఒడిల మైశయ్య, ఎలుమల రాజన్న, డుబ్బుల సంతోష్, ఆకిరెడ్డి రామ చంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# నాకు సముచిత స్థానం ఇవ్వండి...


## రాష్ట్ర ఇన్చార్జి దీప్ దాస్ మున్షీకి టిపిసిసి సభ్యులు దస్రు నాయక్ వినతి పత్రం

**కేసముద్రం, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** ఈరోజు హైదరాబాదులోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్చార్జి దీప దాస్ మున్సిని, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి టిపిసిసి సభ్యులు గుగులోతు దస్రు నాయక్ ..గత 30 సంవత్సరాలుగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతూ పార్టీని నమ్ముకుని పార్టీ ఆదేశాలను సిద్ధాంతాలను క్రమశిక్షణగా పాటిస్తూ



అధికార ప్రతిపక్షంలో ఉన్న కానీ పేద ప్రజలకు అండగా ఉంటూ పేద ప్రజలకు అన్యాయం జరిగే ప్రతిచోట కాంగ్రెస్ పార్టీ తరఫున నా వంతుగా కృషి , చేస్తూ ప్రజలకు నిత్యము అందుబాటులో ఉంటున్న నాకు కేసముద్రం మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని లేదా గిరిజన శాఖలో ఏదైనా నామినేటెడ్ పదవి ఇవ్వాలని తన బయోడేటాను తెలియజేస్తూ వినతి పత్రం అందజేసిన్నారు. టిపిసిసి సభ్యులు గుగులోతు ధస్రు నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఇన్చార్జి ధూప దాస్ మున్సి మరియు మంత్రులు సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు

## అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలల, కళాశాలల యాజమాన్యంపై చర్యలు చేపట్టాలి




**మిర్యాలగూడ, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్)** నల్లగొండ జిల్లాలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల యాజమాన్యంపై, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థిని విద్యార్థులకు నాసిరకపు భోజనం కల్పించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఆలిండి యా మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమిన్ జిల్లా సంయుక్త కార్యదర్శి సయ్యద్ ఫారుక్ కోరారు. విద్యాసంస్థల అనుమతులను రద్దు చేయాలని సోమ వారం వినతి పత్రాన్ని నల్లగొండ జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు సమర్పించామన్నారు. విద్యఅందరి హక్కు అలాంటి విద్యను వ్యాపా రం చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా

# సరాబు సంతోష్ కుమార్ గుప్త



**మహేశ్వరం, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపుర సర్వసభ్య సమావేశం ఎన్నికలు సోమవారం కన్యాకామేశ్వరి ట్రస్టు భవనం గౌలిపురలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నుంచి మ్యాడం దయాకర్ గుప్త ఎన్నికల పర్యవేక్షకులుగా దేవత శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈసమావేశంలో సరాబు సంతోష్ కుమార్ అధ్యక్షులుగా 2024-2026 వరకు కొనసాగిస్తారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సంతోష్ కుమార్ గుప్త కు మాజీ అధ్యక్షులు పెద్దలు వారికి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పెద్దలకు అభిమానులకు నూతన అధ్యక్షులు సంతోష్ కుమార్ గుప్త ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ మాజీ అధ్యక్షులు ప్రస్తుత హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్త, మాజీ అధ్యక్షులు చీల రాములు గుప్త, సరాబు విశ్వేశ్వరయ్య గుప్త, గుగ్గిళ్ల అశోక్ కుమార్, శ్రీరాం కోటయ్య గుప్త, ప్రస్తుత అధ్యక్షులు శ్రీధర మల్లికార్జున్ గుప్త, కోశాధికారి కొల్కూరి నర్సింహులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇరుకుల్ల బిక్షపతి సంఘ సభ్యులు స్నేహితులు బంధువులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయనికి లక్ష 25 వేలు విరాళం



**మహేశ్వరం, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండాలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి గ్రామీణా భివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, కడ్తాల్ జెడ్పీటిసి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. లక్ష 25 వేలు విరాళం, ఆధ్యాత్మిక వ్యక్త మేఘ మురళి రూ లక్ష116లు , ఉప సర్పంచ్ పాండు నాయక్ రూ.51 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని సూచించారు. ఆలయ నిర్మాణాన్ని పరితగతిన పూర్తి చేయాలని ఆలయ పూజారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు పాండు హరి లక్ష్మణ్ రాజు రాజేష్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్య ను పరిష్కరించిన కౌన్సిలర్



**ఖానాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** ఖానపూర్ పట్టణం ఐదవ వార్డులోని ఇంద్రనగర్ ఎస్సీ కాలనీలో నిన్న రాత్రి పడ్డ వర్షానికి బోరు మోటార్ కు సంబంధించిన సర్వీస్ వైర్ కాలిపోవడంతో ప్రజలకు నిన్నటి నుండి నీటి ఇబ్బంది కలగడంతో తక్షణము స్పందించి మున్సిపల్ ఎలక్ట్రిషన్ రవిని పిలిపించి నూతన కరెంటు వైర్ పెట్టడం ద్వారా నీటి సమస్య ను పరిష్కరించిన వార్డ్ కౌన్సిలర్ పరిమిలత సురేష్ గారికి కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు.

## డా. వేణుగోపాలకృష్ణ కి ఘన సన్మానం

**ఖానాపూర్, ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి లో RMO గా ఉన్నతమైన సేవలు అందించిన డా. వేణుగోపాల కృష్ణ ని మస్కాపూర్ గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. డా. వేణుగోపాలకృష్ణ ఉత్తమ వైద్యాధికారీగా ఇటీవల పలు జాతీయ, రాష్ట్ర, జిల్లా, స్థాయి పురస్కారాలు పొందారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ గా ఖానాపూర్ మరియు ఉట్నూర్ ఆసుపత్రుల లో ఉత్తమ సేవలందించి 25 కి పైగా అవార్డు లందుకున్నారు. మస్కాపూర్ శివాలయంలో శివ ప్రాణ ప్రతిష్టలో భాగంగా సూర్యయాగం నిర్వహించారు. మాజీ సర్పంచ్ నాగమ్మ,చిలుకూరి మల్లయ్య,ఆలయ ధర్మ కర్త,ప్రముఖ వ్యాపార వేత్త, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు డా. వేణుగోపాల కృష్ణ, డా. నీలిమ దంపతులను, కూతురు సుహాసిని ని అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ధోనికేని దయానంద్, బీజేపీ భాశెట్టి నర్సయ్య, తో పాటు అడిదేలా మల్లేశం చిలుకూరి విజేందర్, వెంకట్ రాములు, అడ్వాకెట్ శివ, తో పాటు మధు, laxman, నితిన్, మహేష్ తదితరులు పాల్గొని డా. వేణుగోపాల కృష్ణకి శుభాకాంక్షలు తెలిపారు.

## వనపర్తి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాసం నోటీస్



**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26(నినాదం న్యూస్) :** వనపర్తి మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పై బిఆర్ఎస్ కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ను సోమవారం కలిసి అవిశ్వాసం నోటీస్ అందజేశారు. మునిసిపల్ చట్టం 2019 సెక్షన్ 37 ప్రకారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు.కాంగ్రెస్ కౌన్సిలర్లు మద్దతు ప్రకటించారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు



**కేసముద్రం ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలం ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలోని ఈజీఎస్ నిధుల నుండి మంజూరు అయిన 10 లక్షల విలువ చేసే రెండు సీసీ రోడ్లను మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు సీసీ రోడ్లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండారు దయాకర్, ఎంపీటీసీ కందాల కృష్ణమూర్తి,గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, తండ వెంకన్న, పరిపూర్ణ చారి, ఆడప రమేష్, కోమాకుల రమేష్, కట్ల పాపయ్య, ఉప్పలయ్య, పందిరి రాజు, పలుస వెంకన్న, తండ శీను, సుధాకర్, రవి, తిరుపతయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గౌడ ముద్దుబిడ్డలకే ఇవ్వాలి

## చిర్ర సారంగపాణి గౌడ్..

**పరకాల ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్) :** పరకాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేసిన గౌడ కులస్తులకు పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలని గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సారంగపాణి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో గౌడ కులస్తులు 38వేల మంది ఓటర్లు కలరు వారందరూ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషిచేసి అధిక మెజార్టీతో గెలిపించిన వారిలో ముందున్నవారు గౌడ కులస్తులే. కావునదానికి బహుమతిగా పరకాల



శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ కులస్తులకే ఇవ్వాలని కోరుకుంటున్నాం. అని అన్నారు. పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి గౌడ కులస్తులకు ఇస్తే తగిన ప్రాధాన్యత ఉంటుంది గౌడులంతా కూడా కాంగ్రెస్ పార్టీ వెన్నంటూ ఉంటారు ఎప్పుడు ఎలక్షన్లు వచ్చినా కూడా గౌడులంతా కాంగ్రెస్ పార్టీ వైపు ఉండి ఇతర కులాలను ఏకం చేసుకుని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తారని కోరుకుంటూ గౌడులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటూ గౌడులకు తగిన ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీ ఇస్తారనీ సారంగపాణి గౌడ్ కాంగ్రెస్ పార్టీని కోరినారు. .

# 28న ఆత్మకూరులో ధర్నా.. హాజరు కానున్న మాజీమంత్రులు,ఎమ్మెల్యేలు

**పరకాల ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్) :** అకారణంగా బి.ఆర్.ఎస్.నాయకులపై అక్రమ కేసులు బనాయించి దర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీస్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం హనుమకొండలో వారి నివాసం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో అమ్మవార్ల దర్శనం కోసం నేను కుటుంబ సమేతంగా వెళ్ళినప్పుడు కార్యకర్తలు జై తెలంగాణ నినాదాలు చేశారని తప్పుడు కేసులు బనాయించి నిన్న అనగా ఆదివారం తెల్లవారుజామున ఆత్మకూరు ,దామెర మండలాలకు చెందిన బి.ఆర్.ఎస్.నాయకులను కిడ్నాప్ చేసిన విధంగా తీసుకొని వెళ్ళి విచక్షణా రహితంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించి చితకబాదిన కేసులో వరంగల్ పోలీస్ కమిషనర్ సమగ్ర దర్యాప్తు కోసం ఆదేశించడం జరిగింది.పూర్తి నివేదిక అందిన వెంటనే బి.ఆర్.ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయించి,థర్డ్



డిగ్రీ ఉపయోగించి హింసించిన పోలీస్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రేపటి వరకు సమయం ఇవ్వాలని సిపి కోరడం జరిగిందని తెలిపారు.

వరంగల్ సిపి పై ఉన్న నమ్మకంతో రేపటి వరకు వేచి చూస్తామని తెలిపారు.ఒకవేళ సంబంధిత పోలీస్ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోని యెడల బి.ఆర్.ఎస్.రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 28న ఆత్మకూరు మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,ప్రస్తుత ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు పాల్గొంటారని అదేవిధంగా నియోజకవర్గంలోని బి.ఆర్.ఎస్. పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు,సంగెం జడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి, దామెర వైస్ ఎంపిపి ఎండి జాకీర్ అలీ,నాయకులు గోల్కొండ శ్రీనివాస్, కన్నెబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ.టాలెంట్ టెస్ట్ విజవంతం

**పరకాల ఫిబ్రవరి 26 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ టాలెంట్ టెస్ట్ శారద స్కూల్ .గర్ల్స్ హై స్కూల్. చైతన్య స్కూల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ .మాట్లాడుతూ ఈ టెన్త్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో బోర్డ్ ఎగ్జాం పట్ల ఉ ఉన్న భయాన్ని పోగొట్టడానికి అలాగే వారి సృజనాత్మకతను వెలికితీయడానికి ఉపయోగపడుతుందని కావున విద్యార్థులందరూ నిరంతరం చదువుతూ పోరాడు చదువుకై పోరాడు నినాదంతో ముందుకు సాగుతున్న ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టెన్త్ టాలెంటేషన్ విజయవంతంగా సాగుతుందన్నారు.



ఎస్ఎఫ్ఐ నాయకులు స్టాలిన్ శివ రంజిత్ విద్యార్థులు పాల్గొన్నారు...

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు..

## జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్

### క్లాక్ టవర్ నుండి ఉదయం 7 గంటలకు 2 కే రన్

**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 26(నినాదం న్యూస్ ) :** ఈనెల 26 నుండి మార్చి 1 వరకు ఆర్బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రామిక్ ఒక ప్రకటనలు తెలిపారు. ఈ అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా విద్యార్థులు ,యువతీ, యువకులు, ప్రజలలో ఆర్థిక అంశాలపై అవగాహన కల్పించేందుకుగాను ఈనెల 27న నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ నుండి ఉదయం 7 గంటలకు 2 కే రన్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రజలు ఆర్థిక అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్న ఉద్దేశంతో ఆర్.బి.ఐ ఈనెల 26వ తేదీ నుండి మార్చి 1 వరకు "చేయండి సరైన ఆరంభం అవ్వండి ఫైనాన్షియల్లీ స్మార్ట్" అనే అంశంపై వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా పొదుపు చేయడం, సైబర్ పరిశుభ్రత, బ్యాంకు ఖాతాల ప్రారంభం, విద్యా రుణాలు పొందడం, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ 2 కే రన్ లో జిల్లా అధికారులతో పాటు, విద్యార్థులు, యువతీ, యువకులు, యువజన సంఘాలు, బ్యాంకులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.